GOLKONDA PATRIKA
Hyderabad - Dn.

సంపుటి 9 ... సంచిక 255
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... గురువారం
25 — 10 — 1956

తెలంగాణజాతీయ దిన పత్రిక

గోలకొండపత్రిక

Estd 1925 Reg H 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

25/10/56

100323

నేత్రములు

మీ నేత్రములకు అద్దములు కావలసిన ప్రఖ్యాత వహించిన బొంబాయి, "దస్తూర్స్" 8-7-బి పరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్ వారిని సంప్రదించండి. ఇచ్చట మీ కండ్లను లండన్ నిపుణులచే పరీక్షించి అద్దములకు చాల వరసమైన ధరలకు ఇవ్వబడును, సంప్రదించుటవేళలు: ఉ॥ 10-0 నుండి 8-0 గం॥ మరియు సా॥ 5-0 నుండి 7-0 గం॥ వరకు.

ఫోన్. 6136

మంత్రివర్గ నిర్మాణంపై పలువురితో శ్రీ సంజీవరెడ్డి చర్చలు

నేడే ఢిల్లీకి ప్రయాణం

ఆంధ్రప్రదేశ్‌లో ఉపమంత్రులుండరట

ముందుగా 12గురు మంత్రులు, ఆతరువాత అవసరమైతే మరో యిద్దరినియామకం

హైద్రాబాద్, అక్టోబర్ 24

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో 12 గురు సభ్యులుంటారనీ, అవసరమనిపిస్తే ఆతరువాత మరోయిద్దరుమంత్రులు చేర్చుకోబడుతారనీ తెలుస్తున్నది. ఉపమంత్రులు ఉండరట. మంత్రివర్గం నిర్మాణంపై ప్రధాని నెహ్రూ, కాంగ్రెసు అధ్యక్షుడు ఢేబర్‌లతో చర్చలు జరపడానికి ముఖ్యమంత్రి కానున్న శ్రీ నీలం సంజీవరెడ్డి రేపు ఉదయం విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు.

శ్రీ నీలంసంజీవరెడ్డిగారు యీ ఉదయం హైద్రాబాదుకు రావడంతో ఆంధ్రప్రదేశ్ మంత్రుల ఎన్నిక చర్చలు యిక్కడ ప్రారంభమయ్యాయి.

నాయకులతో మంతనాలు

ఈ ఉదయం కాగానే శ్రీ సంజీవరెడ్డి, శ్రీజె-వి-నరసింగరావుగారితో పాటు డా॥ వి-రామకృష్ణరావుగారిని కలిసి మాట్లాడారు. తర్వాత ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్న శ్రీరంగారెడ్డిగారిని పరామర్శించారు. అక్కడ ఆయన శ్రీరంగారెడ్డిగారితో అరగంట సేపు మాట్లాడారు.

ప్రస్తుతానికి, ఆంధ్ర మంత్రివర్గములో 12గురుమంత్రులుంటారనీ, అవసరమైతే మరో యిద్దరుపురు చేర్చుకోబడగలరనీ అనుకుంటున్నారు.

అయితే శ్రీయుతులు డి. సంజీవయ్య, తిమ్మారెడ్డి, పట్టాభి రామారావుగార్లు మంత్రివర్గంలో తప్పక ఉంటారనీ శ్రీగోపాలరెడ్డి మంత్రిగా ఉండడానికి ఒప్పుకుంటే టి. ఎల్. పి. వారికి రెండు స్థానాలు, ప్రజా పార్టీకి ఒక స్థానము యివ్వడానికి శ్రీ సంజీవరెడ్డి సంసిద్ధంగా ఉన్నారనీ తెలంగాణనుండి నల్గురుమంత్రులు ఉండగలరనీ కూడా అనుకుంటున్నారు.

ఇక తెలంగాణనుండి కొనసాగబడే వారిలో శ్రీటి.విరంగారెడ్డిగారొకరు ఖాయమనీ మిగిలిన ముగ్గురి విషయం ఆలోచిస్తున్నారనీ కూడా తెలుస్తున్నది. డిప్యూటీమంత్రులుఉండరట.

అక్టోబర్ 28 న త్రివేదీ రాక

రేపు ఉదయం విమానంలో ఢిల్లీ వెడుతున్న శ్రీ నీలంసంజీవరెడ్డి అక్టోబర్ 27 వ తేదీన హైద్రాబాద్‌కు తిరిగి రాగలరు. అదేరోజున ఆయన కర్నూలుకు బయలుదేరి వెళ్ళి తిరిగి 28 వ తేదీన హైద్రాబాద్‌కువచ్చి ప్రధాని నెహ్రూ రాక సందర్భంలో పరిస్థితులను పరిశీలిస్తారు.

ఆంధ్ర గవర్నర్ శ్రీరంగూలాల్ త్రివేది అక్టోబర్ 28 వ తేదీన హైద్రాబాద్‌కువచ్చి రాజభవనం "పాలుంబర్"లో ప్రవేశిస్తారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి రేపటి ఉదయం చీఫ్ ఆపరేషన్స్ కంట్రోలర్ శ్రీ నరసింహంతోకలసి ముఖ్యమంత్రి అధికార నివాసం "దిల్‌కుష్"ను సందర్శించారు.

మంత్రివర్గంలో చేరమని శ్రీ గోపాలరెడ్డికి ఆహ్వానం

యు. పి. పి. విలేఖరి యిలా వ్రాస్తున్నాడు: "శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ముఖ్యమంత్రి శ్రీబూర్గుల రామకృష్ణారావు, శ్రీ టి. విరంగారెడ్డి, శ్రీ జె. వి. నర్సింగరావు, వి. వి. రాజా అనేక మంది తెలంగాణ కాంగ్రెసు నాయక సభ్యుల్ని కలిసి నవంబర్ 1 న ఏర్పడనున్న ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణం విషయమై చర్చలు జరిపారు. ఈ విషయమై ప్రధాని నెహ్రూ, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్‌ల నలహాలను కోరినారు. వారితో చర్చలు ముగిసిన వెంటనే బొంబాయికి బయలుదేరి వెళ్ళిపోయారు.

ఈ చర్చలు నూతన బొంబాయి రాష్ట్రమంత్రివర్గానికి సంబంధించినవని తెలుస్తున్నది. శ్రీ దేవరాజ్ బొంబాయి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కాంగ్రెసు నాయకులతో సంప్రదించి కొద్దిరోజులలో మంత్రివర్గ సంఖ్య, వివరాల్ని ప్రకటిస్తారని తెలుస్తున్నది.

శ్రీదేవరాజ్ మంత్రివర్గంలో 12గురు సభ్యులుంటారనీ, అందు ఒకరిద్దరు మహిళలు ఉండవచ్చుననీ, ద్విభాషా బొంబాయి రాష్ట్రంలో విలీనమవుతున్న అన్ని ప్రాంతాలకూ తగు ప్రాతినిధ్యం లభిస్తుందనీ తెలుస్తున్నది.

కర్నూలునుండి ఢిల్లీకి వెడుతూ నిన్న హైద్రాబాద్ వచ్చిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు తన యింట స్వాగత మిచ్చినప్పుడు తీసినఫోటో. ఇందు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జె.వి. నర్సింగరావుగారిని కూడ చూడవచ్చు. —"హనోగ్రాఫ్"

ప్రధాని నెహ్రూతో చ్యవన్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టో 24

ద్విభాషా బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పార్టీనాయకుడుగా ఎన్నుకోబడిన శ్రీ వై-బి-చ్యవన్‌లు నేటి ఉదయం యిక్కడికి వచ్చి ప్రధాని నెహ్రూతో, మౌలానా ఆజాద్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్‌లను కలిశారు. వారితో చర్చలు ముగిసిన వెంటనే బొంబాయికి బయలుదేరి వెళ్ళిపోయారు.

ట్యూనీసియాలో నమ్మె

ట్యూనీస్, అక్టో 24

అల్జీరియా జాతీయవాదుల అరెస్టులకు అరెస్టుఫలితంగా ట్యూనీస్‌లో సర్వ వ్యాప్త సమ్మె సాగింపబడింది. స్థానిక పర్యటకు నిరసనగా బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ట్యూనీసియాలో యీ ప్రదర్శకులు బహిరంగ సభల దుకాణాలన్నింటినీ మూయించి పడ్డారు జరిపించారు

ట్యూనీసియాలో దళాలు స్థానిక రాయబార కార్యాలయంచుట్టూ కాపలా ఉంచబడ్డాయి.

29 నుండి సికింద్రాబాద్ కార్మికుల సమ్మె

మునిసిపల్ కార్పొరేషన్ కంటోన్మెంటు బోర్డు వారిచే

సికింద్రాబాద్, అక్టో 24

సికింద్రాబాద్ మునిసిపల్ కార్మికసంఘాధ్యక్షుడు శ్రీ ఎల్. నారాయణ, కార్యదర్శి శ్రీ యం. సాంబమూర్తి నేడొక పత్రికటనలో సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మరియు సికింద్రాబాద్ కంటోన్మెంటు బోర్డు కార్మికులు సుమారు 1200 మంది అక్టోబరు 29 నుండి రోజులపాటు సమ్మెకోయడానికి నిర్ణయించారని పేర్కొన్నారు. అవసరమయితే ఆ సమ్మె కాలనిర్ణయం లేకుండా కొనసాగవచ్చునన్నారు. అయితే వేతనాలను హెచ్చించాలనే అభ్యర్థన అంగీకరించబడితే ఈనిర్ణయం పునః పరిశీలించుకోబడవచ్చునని ఆయన అన్నారు.

కాచిగూడాలో శ్రీ సంజీవరెడ్డిగారికి అఖండ స్వాగతం

హైద్రాబాద్, అక్టోబర్ 24

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కానున్న శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అల్లూరినత్యనారాయణరాజు, కార్యదర్శులు శ్రీబి. హనుమంతరెడ్డి, శ్రీ రంగారెడ్డిగార్లు యీఉదయం రైలులో కర్నూలునుండి నగరానికి వచ్చారు.

కాచిగూడా రైల్వేస్టేషన్‌లో హెచ్. సి. సి. సి. టు, అందరు డి. సి. సి లు ఉభయ నగరాల కార్పొరేటరులు, మహిళామణులు, దళితజాతిసంఘం, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తరగతుల ఆసోసియేషన్ ప్రతినిధులు వివిధసంస్థలవారు శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులకు ఘన స్వాగతమిచ్చారు. సంజీవరెడ్డి పుష్పమాలల్లో ముంచెత్తబడ్డారు. కాంగ్రెస్ సేవాదళ్ ఆయనకు గౌరవ వందనం సమర్పించింది. తరువాత లాంఛనప్రాయంగా స్థానికనాయకులు శ్రీసంజీవరెడ్డికి పరిచయం కావింపబడ్డారు.

నేడు కాచిగూడా స్టేషన్‌లో శ్రీ సంజీవరెడ్డిగారిని ఆహ్వానించడానికి హాజరైనవారిలో శ్రీయుతులు కె. వి. నరసింగరావు, వి.వి. రాజా, శ్రీనివాసరావు ఎక్లేర్, జనార్దనరావు దేశాయి, రాజా రామేశ్వరరావు, జనార్దనరెడ్డి, ఎన్. నరోత్తమరెడ్డి, ఎల్- రామచంద్రారెడ్డి, నరేంద్రజీ, కొండాలక్ష్మణ్, అమ్మకరెడ్డి, జైరాంరెడ్డి, పీతాంబరరావు పి. నారాయణరావు, పులి రామస్వామి, ముకుందదాస్ మలానీ, వి. కిషన్‌లాల్, నరసింగప్రసాదు జైస్వాల్, వి. వి. సరుమూర్తి, కె. ఎన్. నారాయణ, శ్రీ బి-యుత్యాలరావు ప్రభృతులు జరిగారు.

స్వాగతానంతరం శ్రీ సంజీవరెడ్డి లేక్‌వ్యూ అతిథి గృహానికి వెళ్ళారు. ఆయన రేపటివరకు యిక్కడ ఉంటారు. తర్వాత ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గాన్ని స్థిరీకరించే నిమిత్తం హైదరాబాదులో చర్చలకు ఢిల్లీ వెళ్ళగలరు.

ఈ ఉదయం జరుగవలసిన ఉన్నత నాగార్జునసాగర్ ఎడమ కట్ట కాల్వ పారంభోత్సవం అప్రాంతమంతా నీట మునిగిపోయినందున వాయిదా పడింది.

మసూమా బేగం పరామర్శ

పిమ్మట శ్రీ సంజీవరెడ్డి గారు శ్రీమతి మసూమా బేగంను కలిసి తమ సానుభూతి ప్రకటించారు. ఆమె శ్రీ ప్రా॥ హుస్సేన్ అలీఖాన్ నిన్న మరణించినవార్త పాఠకు తెలిసినదే.

ఎన్నికల సంఘ కొత్త సభ్యులు

ఐదుగురి ఎన్నిక

హైద్రాబాద్, అక్టో 24

హైద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెసు తెలంగాణ ప్రతినిధులు నేటి మధ్యాహ్నం శ్రీ జె-వి- నర్సింగరావు అధ్యక్షతలో సమావేశమై ఈ క్రింది ఐదుగురినీ హైద్రాబాదు ప్రదేశ్ ఎన్నికలకమిటీకి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: రెవెన్యూమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, మహబూబ్‌నగరంజిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ అచ్యుతరెడ్డి, హైద్రాబాదు మాజీమేయర్ శ్రీమహబూబ్‌ఖాన్, శ్రీజె-బి- ముత్యాలరావు, ఎం.ఎల్-ఏ; కరీంనగరంజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చొక్కారావు- హైద్రాబాదు రాష్ట్రవిభజన వలన పైబడినకు ఖాళీలూ ఏర్పడినవి- ప్రస్తుతం ఎన్నికలకమిటీసభ్యులుగా ఉన్నవారు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, పి-సి-సి-అధ్యక్షులు శ్రీ జె.వి- నర్సింగరావు, వ్యవసాయమంత్రి శ్రీ॥ ఎం-చెన్నారెడ్డి, మాజీమంత్రి శ్రీ వి-బి- రాజగారలు. శ్రీ రామకృష్ణారావు స్థానంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కానున్న శ్రీ నీలం సంజీవరెడ్డిగారు హైద్రాబాదు ఎన్నికలకమిటీ ఎక్స్ అఫీషియో సభ్యుడుగా ఉంటారని తెలుస్తున్నది.

మద్రాసు-ఆంధ్ర సరిహద్దు వివాదం

మధ్యవర్తి పరిష్కారానికి విడువాలని కేంద్రానికి మద్రాసు విజ్ఞప్తి

మద్రాసు, అక్టో 24

మద్రాసు-ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దు వివాదాన్ని మధ్యవర్తి పరిష్కారానికి విడువాలని కోరుతూ మద్రాసు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాసింది.

ఈ వివాదాన్ని రాష్ట్రాల పునర్నిర్మాణానంతరం కోసలరాష్ట్రాల్ పరిష్కరిస్తుందని హైదరాబాదులో వ్రాసిన లేఖకు అది సమాధానం.

మద్రాసు-ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దు వివాదం రాష్ట్రాల పునర్నిర్మాణం వలన తలెత్తేవివాదాలలోనే పేర్కొనదగినదనీ, అందువలన మధ్యవర్తి నియామకం ఈ సమస్య పరిష్కారానికి అవసరమనీ మద్రాసు ప్రభుత్వము ఆలేఖలో పేర్కొన్నది.

గంగాయమునల వరదలు

రు. 36 లక్షల ఆస్తి నష్టం

సహారన్‌పూర్, అక్టోబర్ 24

ఈ మధ్య గంగా మరియు యమునానది వరదలవల్ల 250 గ్రామాలు నష్టపడినవని 80 వేల ప్రజలు ఇబ్బందిపాలయినారని ఎనిమిది వేల ఇండ్లు కూలిపోయినవని, ఇండ్లు పంటలు, పశువులు మున్నగు వానికి కలిగిన నష్టం దాదాపు రు. 36 లక్షలకు ఉండగలదని సహారన్‌పూర్ జిల్లా మెజిస్ట్రేటు బి. పి. సింగ్‌సేన్ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. నీళ్ళు నిలవడంవల్ల రెండు వందల గ్రామాలకు అధిక నష్టం వాటిల్లినది. ఎనిమిది వందల ఇండ్లు కూలిపోయినవి. పన్నెండు మంది మనుషుల గోల్పోయినారు.

నేడు సా॥ 3-15 గం॥ కు మ్యాటినీతో మహోజ్వలమైన విడుదల.

అద్భుత ఘట్టములు - వినోదములు - భారత స్త్రీ జీవితము - నవతి తల్లి పెంపు - కన్నీటితోగల సంభాషణలు - అనుమానాస్పదములు - మహత్తర సన్నివేశములు అన్నియు ఒకే చిత్రమున ఇమిడి యున్నవి.

జో యా పిక్చర్స్ ★

బాల సన్యాసమ్మ

కథ (తెలుగు)

ప్రఖ్యాత నటవర్గము; కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, సూర్యకాంతం, సురభి బాలసరస్వతి, జగ్గయ్య, చలం, రేలంగి, గుమ్మడి, ఛాయాదేవి, జేబిగిరిజ, కుటుంబరావు, అల్లూరి రామలింగం, నల్లరామమూర్తి, సీతారాం, నాగయ్య..

డైరెక్షన్:- పి. సుబ్బారావు. సంగీతము:- రాజేశ్వరరావు.

ఒకే పర్యాయము:

రాజేశ్వర్ సికింద్రాబాద్. రాహత్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్.

మార్కండేయ వరంగల్

క్రమల్ టాకీసులో నేడు మ్యాటినీలేదు. రెండుఆటలుమాత్రమే. 6-30, 9-30 గం॥

3 థియేటరులలోను ఎక్కువ తరగతి రెండు క్లాసులకు

ఉ॥ 11-0 గం॥ అడ్వాన్సు బుకింగ్.

కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.

(పూర్ణారిలీజ్)

Cima

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు గెలుపు

ఇన్నింగ్స్ 5 పరుగులతో ఇండియా ఓటమి

మద్రాస్, అక్టో 23

నేడు ఆస్ట్రేలియా ఇండియా క్రికెట్ జట్టులమధ్య జరిగిన పోటీలలో ఇండియా రెండవఇన్నింగ్స్‌లో 153 పరుగులే చేసింది. అందుచేత ఆస్ట్రేలియా, ఇండియా జట్టుపై ఒక ఇన్నింగ్స్ ఐదు పరుగుల తేడాతో ఓడించింది. ఇరుజట్టుల ఇన్నింగ్స్ పరుగుల వివరాలు:

ఇండియా ప్రథమ ఇన్నింగ్స్ 161 పరుగులు

ఇండియా రెండవ ఇన్నింగ్స్ 153 పరుగులు

మొత్తం 314

ఆస్ట్రేలియా ప్రథమ ఇన్నింగ్స్ 319 పరుగులు.

ఇండియాకు మొత్తంపై 5 పరుగులు + ఒక ఇన్నింగ్స్‌లో ఓటమి కలిగింది.

పరిషత్తు పరీక్షలు

హైదరాబాద్, అక్టోబర్ 24

ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశ పరీక్షలు 1957 జనవరి 19, 20, 21 తేదీల్లో జరుగుతాయి.

దరఖాస్తులు తీసుకొనే ఆఖరుతేది అక్టోబరు 31 నవంబరు 1 నుండి 15 వరకు వచ్చే దరఖాస్తులకు 8 అణాలు అదనపుతీజా చెల్లించాలి. ఏ పరిస్థితులోనూ నవంబరు 15కు దాటితీసుకోబడవు.

మానియాదవఖానా మరియు సరోజినీ దేవి హాస్పిటల్ ఇతరడాక్టర్ల సంప్రదింపుల కంటిపరీక్ష నెంబరుకు క్షేమంగా నొప్పిలేకుండా పన్నెండు గంటలలోపల చక్కటి కాళ్లద్దాలు



మేనేజరు మోహమ్ లేకకాథానా డాక్టర్ యస్.ఎం.లుఖ్మాన్‌గారు కండ్లపరీక్షలో స్పెషలిస్టు సుల్తాన్‌బజార్. హైదరాబాద్-ద. ఫోన్ నెం. 5277

BROADWAY AND COMPANY FOR STYLISH TAILORS BASHEERBAUGH, HYDERGUDA ROAD

4 వ సంయుక్త వారము

ఏ. వి. యమ్. వారి "చోరి"

తా॥ నర్గిస్, రాజ్‌కపూర్, భగవాన్, గోప్, ప్రాణ్, జానీవాకర్, రాజ్‌మెహర.

ప్రభాత్ హైదరాబాద్. అజంతా సికింద్రాబాద్: కర్నాటక ఫిల్మ్స్ రిలీజ్. Trupix

సుక్లపక్ష సం॥ ఆశ్వయుజ బు॥ ఉ. మ. 2 41 అర్ధరా. మ. 1-32 రా. వ. 12-51 మొ; 2-22 వరకు తిథి (6+7) ద్వయం.

నారాయణుడెవరు?

నా గ్రామములో నా నారాయణుడే యిరుగు పొరుగై దర్శన మిస్తున్నాడు. దీనిని నిర్మలముగా, శుభ్రముగా వుంచి నారాయణుని పూజించెదను. మన కర్మలన్నియు ప్రభు పూజ కావలెననియే గీతా ప్రబోధము.

---వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 25 గురువారము

నేపాల్

నేపాల్ రాష్ట్రము భారత దేశానికి పొరుగుననున్నది. ఈ రాష్ట్రముతో మన దేశానికి అనేక సహస్రాబ్దుల నుండి అత్యంత సన్నిహిత సంబంధాలు కలవు. చారిత్రకముగా, సాంస్కృతికముగా యీ ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు మిక్కిలి గాఢమైనవి. ఆదర్శాలలో, లక్ష్యాలలో మరియు వాని సాధనో పాయాలలోకూడ యీ ఉభయ దేశాలకు ఏకాభిప్రాయము కలదు.

కొంతకాలంక్రింద నేపాలు రాజు భారత దేశానికి వచ్చి వెళ్ళియుండిరి. ఆ సందర్భమున మన దేశ ప్రజలు వారికి యిచ్చిన ఘన స్వాగతము మన దేశీయులకు నేపాలువారి యందుగల ఆదరాను రాగాలకు నిదర్శనము. ప్రస్తుత రాజుగారి పట్టాభిషేక సందర్భమున యీ మధ్యనే మన ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ గారు నేపాల్ వెళ్లి ఈ దేశాలమధ్య స్నేహ సంబంధాలను మరింత దృఢతరముగావించియున్నారు. ప్రస్తుతము మన రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు నేపాల్ రాష్ట్రములో పర్యటన గావించుచున్నారు. ఈ పర్యటన సందర్భమున అక్కడి ప్రజలపక్షాన మరియు ప్రభుత్వ పక్షాన గొప్ప సన్మానము జరిగినది.

మన రాష్ట్రపతి యిప్పటి వరకు యే విదేశానికి వెళ్ళలేదు. అందుచేత వారు మొట్టమొదలు పర్యటించుచున్న విదేశము నేపాల్ రాష్ట్రమేనని చెప్పవచ్చును. రాష్ట్రపతి పర్యటనజేయు విదేశాలలో నేపాల్ రాష్ట్రమే మొట్టమొదటిది యగుటలో వారికి ఆ దేశముపైనగల ఆదరాభిమానాలు స్పష్టమగుచున్నవి.

కొంతకాలముసుండి నేపాల్ రాష్ట్రములో రాజకీయపరిస్థితులు అంత సంతృప్తికరముగా లేవు. ప్రస్తుతము ఆ పరిస్థితులు ఒక మార్గంలోనికి వచ్చినవి. అతి త్వరలోనే అక్కడ యెన్నికలు జరిగి ప్రజలకు ప్రాతినిధ్యము వహించు సుస్థిర ప్రభుత్వ మొకటి యేర్పడనున్నది. ఆ రాష్ట్రంలో దారిద్ర్యమును, అజ్ఞానమును, అనారోగ్యమును నిర్మూలించుటకొరకు పంచవర్ష ప్రణాళికయొకటి రూపొందజేయబడి నిర్ణీత కార్యక్రమం ప్రకారము కృషి ప్రారంభ మగుచున్నది. ఈ మధ్యనే చైనా దేశము నేపాల్ అభివృద్ధికై ప్రణాళికలకొరకు ఆరుకోట్ల రూపాయలను సహాయము చేసినది. ఈ సహాయానికి యెటువంటి రాజకీయమైన షరతులులేవని స్పష్టీకరించబడినది. రాజకీయ ప్రమేయములేని విదేశ సహాయము మంచిదే. కాని ప్రత్యక్షముగాను మరియు పరోక్షముగాను అందువలన యే విధమైన విదేశ ప్రాబల్యము కలుగుట మంచిదికాదు.

నేపాల్ సర్వతంత్ర స్వతంత్ర రాజ్యముగా నుండవలెనని ఇండియా అభిలాష. అందుకొరకే భారత దేశము తానుచేయగల సర్వ సహాయం నేపాల్ రాష్ట్రానికి చేయుటకు సర్వదా సిద్ధంగానున్నది. ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనుట భారత దేశము యొక్క ఉద్దేశము కాదు. మన దేశములో చారిత్రకముగా, సాంస్కృతికముగా అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగియున్న నేపాల్ రాష్ట్రము భారత దేశము వలెనే ప్రపంచ శాంతిని అభిలషించుచున్నది. పంచశీలను బలపరచుచున్నది. నేపాల్ దేశము యొక్క సర్వతో ముఖాభివృద్ధి కొరకు భారత దేశము ఆర్థికముగను, ఇతర విధములుగను సర్వసహాయముచేయుటకు సంసిద్ధముగా నున్నదని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గారు ఉద్ఘాటించిరి. నేపాల్ దేశము యొక్క అభ్యుదయమును భారత ప్రజలు అభిలషించుచున్నారు.

బుద్ధ భగవానునికి జన్మస్థానమైన నేపాల్ దేశము భారత ప్రజల ఆదరానురాగాలకు పాత్రమైయున్నది. బుద్ధ భగవానుని ఆదర్శాలు, ఆశయాలు ఉభయ దేశాలమధ్య దృఢమైన బంధములుగా నున్నవి. ఈ ఉభయ దేశాలు అత్యంత సన్నిహితముగా ప్రపంచ రాజకీయ రంగమున వ్యవహరించుచు, విశ్వశాంతికి కృషి చేయవలసిన మహోద్యమములో భాగస్వాములుగా నున్నవి.

దంపుడు బియ్యం పరిశ్రమ

త్రివేంద్రం, అక్టోబర్ 24

బియ్యం దంపుడు పరిశ్రమను మహిళా పారిశ్రామిక సహకార సంస్థలద్వారా అభివృద్ధిపరచుటకు అఖిలభారత ఖాదీ మరియు గ్రామ పరిశ్రమలబోర్డు ఆమోదించిన స్కీముకు రాష్ట్రప్రభుత్వం మంజూరి ఇచ్చినది.

ఇంకా మహిళా పారిశ్రామిక సహకార సంస్థచే అద్దకం లక్క ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధికి మరి కొన్ని స్కీములు గూడా అమలుజరిపించబడగలవు.

స్త్రీశిశు జనాభ్యుదయానికి ప్రణాళికా బద్ధకృషి అవసరం

ఆంధ్ర బాలానందసంఘ ప్రారంభోత్సవంలో శ్రీమతి దుర్గాబాయి విపులీకరణ

(మా విలేఖరి)

హైదరాబాదు, అక్టోబర్ 24

"ఇది ప్రణాళికాయుగం. ఉన్నంతలో సంపత్తిని అత్యధిక ప్రయోజనకారిగా వినియోగించుకోడానికి నిర్దిష్ట లక్ష్యంతో నిర్దుష్టప్రణాళికాబద్ధమైన కృషిచేయడం అవసరం. స్త్రీశిశు జనాభ్యుదయ కార్యక్రమాలకు యీ అవసరం మరింతగా ఉంది. ఎవరికివారే యమునాతీరే అన్నట్లు వ్యవహరించినా, ప్రతి మూల మూకొక్కొక్క కుక్కగొడుగు నంస్థ మొలిచినా డబ్బు వృథా కావడమే గాని లక్ష్యసాధన జరుగదు. అందుకని ఆంధ్ర ప్రదేశ్‌లో బాలానంద సంఘాలు ఎక్కడప్రారంభమైనా కార్యక్రమాన్ని సమీకరించి ఒక వ్యవస్థక్రిందకు తెచ్చి దాన్ని ఏకాన్సిలాఫ్ చిల్డ్రన్స్ అసోసియేషన్ అనో పిలిచి కృషిచేయడం మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను" అని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ నిన్న సాయింత్రం ఆంధ్ర యువతీమండలి హాలులో శ్రీన్యాయపతి రాఘవరావు, శ్రీమతి న్యాయపతి కామేశ్వరమ్మగార్లు ఏర్పాటుచేసిన ఆంధ్ర బాలానంద సంఘము(హైదరాబాద్)నకు ప్రారంభోత్సవం జరుపుతూ పేర్కొన్నారు.

సభకు పద్మభూషణ మూడపాటి హనుమంతరావు మంత్రులుగారు అధ్యక్షతవహించి బాలానందోద్యమానికి ఆశీస్సులిచ్చారు.

హైదరాబాదు ముఖ్యమంత్రి డా॥ బి. రామకృష్ణరావుగారు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌ను పరిచయం చేస్తూ ద్వితీయ ప్రణాళికలో స్త్రీశిశు జనాభ్యుదయానికి కేటాయించబడిన మొత్తాన్ని గూర్చి కార్యక్రమాలను గూర్చి ప్రస్తావించారు.

శ్రీన్యాయపతి రాఘవరావుగారు స్వాగతోపన్యాసమిచ్చారు. హైదరాబాదు బాలలతరఫున కుమారి లలిత స్వాగత పత్రం శ్రీమతి దుర్గాబాయి గారికి సమర్పించింది. న్యాయపతి కామేశ్వరిగారు నివేదిక సమర్పిస్తూ యిప్పటికి అన్నివిభాగాల్లోను బాలానందం సభ్యులు 276 మంది ఉన్నారన్నారు.

శ్రీమతి దుర్గాబాయి గారు మాట్లాడుతూ రేడియోలో 1940 ప్రాంతాల పిల్లల కార్యక్రమాలను నడుపుతుండేవారు. ఆమె పని ఒత్తిడులవల్ల అకాలత్వతను క్రమంగా ప్రస్తుతపు రేడియో అక్కయ్య అన్నయ్యల అధీనం చేశారు. అప్పటినుండి బాలానంద సంఘోద్యమాన్ని వారు నిర్వహిస్తూవచ్చారు.

శ్రీమతి దుర్గాబాయి దాదాపు 30 సంవత్సరాలుగా తనకు పరిచయమున్న బాలానందోద్యమాన్ని ప్రస్తావించి విదేశాల్లో బాలలకు కల్పించబడుతున్న సౌకర్యాలవంటివి మనదేశములో కూడా కల్పించబడి ప్రధాని నెహ్రూ ఆదరణతో ఆంధ్ర ప్రదేశ్ సౌభాగ్యానికి బాలానందోద్యమం ఒక సోపానం కాగలదనిఆశించారు.

ప్రథమ ప్రణాళికలో 150 సంస్థలకు 8 లక్షలవరకు గ్రాంట్లుయివ్వడం జరిగింది. కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డునుండి ఆంధ్ర బాలానందసంఘానికి ఒకసారి 10 వేలు, మరోసారి 15 వేలు గ్రాంట్లు లభించాయి. దానితో నిర్వాకులు వలసిన అభివృద్ధికరకాలను ఏర్పరచారు. ద్వితీయ ప్రణాళికలో స్త్రీశిశుజనాభ్యుదయానికి 24 కోట్లు కేటాయింప బడ్డాయి. అందులో 8 కోట్లయినా పిల్లలఅభివృద్ధికి ఖర్చుఅవుతాయి. వీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే ప్రతి ప్రధాన నగరంలోను ఒక బాలభవనం సర్వాంగసుందరంగా ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఢిల్లీలో 6 లక్షల వ్యయంతో అందరూ ఇన్సిన సంఘాలూకలిసి బాలభవనం కడుతున్నారు. అటువంటి సమీకృత కృషి ప్రతి ప్రాంతాన అవసరంఅని శ్రీమతి దుర్గాబాయి విపులపరిచారు.

ఆంధ్రయువతీమండలివారు ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగినుల సౌకర్యార్థం మహిళాహాస్టల్ ఏర్పాటుచేయడం ప్రయోజనకరమని ఆమె ఒక సూచన చేశారుకూడా.

తర్వాత ఆంధ్ర బాలానంద సభ్యుల విశేషకార్యక్రమం, మహా నేతకర్తల కృతజ్ఞతాభినందన సమర్పణలతో ఆంధ్ర బాలానందసంఘ ప్రారంభోత్సవం ముగిసింది.

కమ్యూనిస్టుల దౌర్జన్యం

హైదరాబాద్, అక్టో 24

బందరావిరాళ-కాలూరు కాతూరు హైదరాబాద్-గ్రామంలో-సర్కారి కంచ పొర్జిజ అయినందున అదే గ్రామం బుర్రు యిళ్ళవరయ్యరు. 400 0-0-1లకు తీసుకొనివున్న దానికి అదే గ్రామం కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రభుత్వం ఆజ్ఞను పాటించకుండ కంచెను పట్టబరచిరి. అందుకుగాను యేర్లబాద్ గ్రామంనుంచి కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్ళి పట్టమును ఆపదలచి ప్రభుత్వం ఆజ్ఞ కొనసాగించదలచగా కమ్యూనిస్టు పార్టీవారు ఒక మహా నాయకులువచ్చి, కాంగ్రెస్ కార్యకర్తలను వారివెంటనున్న పదిమందిని హింసాకాండ జరిపిరి. ఇందులో ముగ్గురి తలలు పగిలి స్మారకం లేక క్రిందపడిపోయిరి. వెంటనే పోలీసు వారలకు తెలియగా హైదరాబాద్ జిల్లా-డి-వై-యస్-పి-తన సైన్యము యక్షముగా వెళ్ళి గాయపడినవారిని లోటీ దవాఖానలో చేర్చిరి. యీ విషయములో ప్రభుత్వం తన చర్య తీసుకొనుచున్నది. (న్యా.వి.)

కాంగ్రెస్ ప్రధాన లక్ష్యాల అవగాహన చేసుకోవాలి

కార్యకర్తలకు హోంమంత్రి పంత్ హితవు

ఇందోర్, అక్టోబర్ 24

నూనవసీప అహింస క్రమశిక్షణ అనే ఆదర్శాలను కాంగ్రెస్ కార్యకర్తలు జీవితపు ప్రతి అడుగునా ఆదరణలో పెట్టాలని కేంద్రహోంమంత్రి పండిత్ పంత్ ఇక్కడ నలహా ఇచ్చారు.

కాంగ్రెస్ 62 వ మహానభ జరుగనున్న స్థలం భిలాయిదానంలో కార్యకర్తల సమావేశం జరిగినది. జనవరి మొదటివారంలో ఇక్కడ జరుగనున్న కాంగ్రెస్ మహాసభను విజయవంతం చేయడంలో కార్యకర్తలు ప్రధాన పాత్ర వహించాలని వీరిపై ఎక్కువ బాధ్యతలు కలవని పంత్ అన్నారు.

"దేశపు నలుచెరగులనుండి కాంగ్రెస్ మహానభలో పాల్గొనుటకై వేలాది ప్రజలు రాగలరు. మహానభకు పూర్వ కార్యకర్తలయిన మీరంతా కాంగ్రెస్ సిద్ధాంతాలను బాగా అవగాహన చేసుకొనవలసి ఉన్నది. కాంగ్రెస్‌వాదులు వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలను భావాలను స్వేచ్ఛగా వ్యక్తంచేసి తమ విభాగాలను రూపొందించుకొనేందుకు అవకాశం ఇస్తాయి గనుక ఇట్టి మహానభలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఇందోర్‌లో కాంగ్రెస్ మహానభ జరుగనుండటం విశేషం కాంగ్రెస్ కార్యకర్తలు సేవాదళ వాలంటీర్లు ఎక్కువ ఉత్సాహంతో పనిచేయాలి. అప్పుడు ఇందోర్ పేరుమాత్రమే కాక పూర్తి దేశం పేరు ప్రఖ్యాతులు ఇనుమడించగలవు" అని వివరించారు పంత్.

నగరంలో జరుగుతున్న కార్మిక సమ్మె

షక్కర్‌నగర్ మజ్దూర్ సంఘ సానుభూతి

హైదరాబాద్, అక్టో 24

షక్కర్‌నగర్ సుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సంఘం-మేనేజింగ్ కమిటీ శ్రీ ఎస్. బి. గిరి అధ్యక్షతన సమావేశమైనప్పుడు హైదరాబాద్‌లో కార్మికులు జరుపుతున్న సమ్మెపట్ల పూర్తి సానుభూతిని వెల్లడిస్తూఒక తీర్మానాన్ని చేసినది. ప్రాయిక జనంపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తమ సంఘం కార్మికులకు ఆర్థికంగాను ఇతర విధాలానుసహాయపడగలదని హామీ ఇచ్చినది.

సమ్మె సందర్భంలో మజ్దూర్ సంఘం ఏ విధంగా ఆదేశాన్ని ఇస్తే దానిని అనుసరించడానికి మేనేజింగ్ కమిటీ అంగీకరించినది.

బాండుంగ్ సిద్ధాంతాల పునర్ ధ్రువీకరణ

చైనా పాకిస్థాన్ దేశాల సంయుక్త ప్రకటన

పెకింగ్, అక్టోబరు 24

చైనాప్రధాని చౌఎన్‌లైతో పాకిస్థాన్ ప్రధాని సమష్టి ప్రకటనను చేయడములో సుహ్రావర్దీ పర్యటన కార్యక్రమం విశేషస్థానాన్ని అందుకొన్నది ఈ సమష్టి ప్రకటన కార్యక్రమం పెకింగ్ స్టేట్ కౌన్సిల్ యొక్క గోల్డెన్ పవిలియన్‌లో జరిగినది.

ఈ సమష్టి ప్రకటనలో బాండుంగ్ సూత్రాలపునర్ ధ్రువీకరింపబడినవి. ఇందుఉభయదేశాలప్రతినులు పరస్పరం తమ దేశాల సమస్యలను బాగాఅవగాహన చేసుకొన్నారని శాంతి న్యాయం స్థాపితపరిపాలనాన్ని సాధించుటకు కృషిచేయ నిశ్చయించుకొన్నారని పేర్కొనబడినది.

చైనాప్రధాని వీరి ప్రసంగానికి ప్రత్యుత్తరమిస్తూ సైద్ధాంతిక విభేదాలు ఉభయదేశాల మధ్యఉన్నా రెండు దేశాలవిధానాలు చాలావరకు కలుస్తాయని వివరించారు.

పాకిస్థాన్ ప్రధాని తమ దేశానికి రావలసినదిగా ఆహ్వానించినఆహ్వానాన్ని చౌఎన్‌లై ఆమోదించారు.

చైనీస్ ప్రెసిడెంట్ మావ్ సేటుంగ్ సమక్షంలో ఈ ప్రకటనపై ఉభయ ప్రధానులు సంతకం చేశారు.

ఈ ప్రకటన చేయడానికిపూర్వం సుహ్రావర్దీ చరిత్ర ప్రసిద్ధిగన్న చైనా గోడను, స్టార్ అను ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించారు. సుధ్యాన్ను కాలాన్ని అర్థ ఎకాడమీ మరియు పెకింగ్ అవసాన్కాల్‌లోను గడిపారు. చైనా అధ్యక్షులు మావ్ సేటుంగు మరియు ప్రధాని చౌఎన్‌లైకు విందు ఇవ్వడంతో వీరి కార్యక్రమం పూర్తి అయినది, దీనికి చైనీస్ అధికారులు నాయకులు హాజరయినారు.

తమవీడ్కోలు సన్మానంలో సుహ్రావర్దీ చైనాప్రభుత్వ సంక్షేమం పట్ల అధిక శ్రద్ధను కనబరిచారు.

సూయజ్ వివాదపరిష్కారానికి ఇండియా ప్లాను

శాంతియుత పరిష్కారానికి ప్రాతిపదికగా తోడ్పడగలదని ఆశాభావం

కొత్తఢిల్లీ, అక్టోబర్ 24

సూయజ్ వివాద పరిష్కారమునకు శాంతియుతము సరసమైన విధానాన్ని సూచించే భారతదేశం ప్లాను నేడు ప్రభుత్వంచే విడుదల చేయబడినది.

శ్రీ బి. కె. కృష్ణమేనన్ వివాదగ్రస్త పక్షాలకు అందచేసిన ఈపథకం సూయజ్ కాల్వపై ఈజిప్టు సర్వ సత్తాక అధికారాన్ని గుర్తించడం, అంతర్జాతీయ జలమార్గంగా దీని ప్రాధాన్యాన్ని గ్రహించి అన్ని రాజ్యాలకు స్వేచ్ఛగా తమ నౌకలను నడుపుకొనే అవకాశాన్ని ఇవ్వడం అనే ప్రాతిపదికపై కలదు.

ఈ ప్లాను, కాలువ అధికారులు అనగా ఈజిప్టు సూయజ్ కాలువ వినియోగదారుల సంస్థను గుర్తించడం ఉభయులమధ్య సహకారాన్ని వృద్ధి చేయగలదని సూచిస్తున్నది. ఈ సంస్థ నలహా పూర్వక మరియు మధ్యవర్తిత్వ ప్రతిపత్తిని కలిగి ఉండగలదే కాని అంతకన్నా వేరు అధికారములు దీనికి ఉండబోవు.

కాలువ అధికారులు మరియు వినియోగదారుల సంస్థ యొక్క సమష్టి సమావేశములందు ప్రధాన వాడుక దారులు భౌగోళికదృష్ట్యా ప్రాతినిధ్యం వహింపగలరు. కాలువ వాడుకదారుల ప్రాతినిధ్యంగూర్చి ప్లానులో ఈ విధంగా నలహా ఇవ్వబడినది.

ఫ్రాన్స్, యు-కె-,యు-ఎస్-ఎ, రష్యా, ఈజిప్టు, ఇండియా జపాన్, మధ్యప్రాచ్యంనుండి ఒక దేశం, ఆఫ్రికా నుండి ఒకటి, తూర్పు యూరోపునుండి ఒకటి, దక్షిణ యూరోపునుండి ఒకటి, ఉత్తర ఈజిప్టు మరియు కట్టిపు బరోపా మరియు లాటిన్ అమెరికాలనుండి ఒకొక ప్రతినిధి.

కాలువపై ఒక నియమావళిని రూపొందించడం అవసరమని అందు కాలువ అధికారులు వినియోగదారులకు కల్పించే సౌకర్యాలు, వినియోగదారుల విధులు కాలువ నియమాల ఉల్లంఘించినచో చేయబడే జరిమానాలు మున్నగునవి ఉండాలని నలహా ఇవ్వబడినది. కాలువ యొక్క మూడు ప్రధాన శాఖలకు ఈజిప్టు ప్రభుత్వం సంయుక్త రాజ్య నమితినుండి కొందరు నిపుణులు తీసుకొనవలెను.

ఈజిప్టు ప్రభుత్వం కాలువఫీజును హెచ్చించేముందు కాలువ వినియోగదారుల సంస్థ ఆమోదాన్ని పొందాలి. ఏమైనా పేచీవచ్చినచో మధ్యవర్తిత్వానికి పడలాలి.

ఈ ప్లాను 1888 కన్వెన్షన్‌లాంటిది తిరిగి జరిపి ఈజిప్టు గరిష్ఠ ప్రమాణములో ఎంతకన్ను చేయవచ్చునో తేల్చడం, ఆధునిక అవసరాలకు అనుగుణంగా కాలువ అభివృద్ధి నిర్వహణకై ఈజిప్టు తీసుకొనవలసిన కార్యతలు నిర్ణయించాలని సూచింపబడినది. ప్రతిపాదిత సూయజ్ కాలువ వార్షిక నివేదికను సమితికి సమాచార నిమిత్తమై పంపాలి.

భారత ప్రభుత్వం ఈ ప్లానుకు వ్రాసిన ముఖపీఠికలో సమితి నియమ నిబంధనల ననుసరించి శాంతియుతముగా సమరసంగా సూయజ్ సమస్యను పరిష్కరించడానికిఇది తోడ్పడగలదని అభిప్రాయపడినది.

ముస్లింలీగ్ తీర్మానం ప్రమాదకరం

మహ్మద్ హఫిజుర్ రహమాన్ తీవ్రవిమర్శ

సూరత్, అక్టోబరు 24

ఆలిండియా జమయతుల్ ఉలేమా ప్రధాన కార్యదర్శి మౌలానా మహమ్మద్ హఫిజుర్ రహమాన్ (ఎం. పి) మాట్లాడుతూ భారత ముస్లిం లీగ్ ఎన్నికలలో పోటీచేయాలని తీసుకొన్న నిర్ణయం ఒక ఎత్తుగడమాత్రమేనని వ్యాఖ్యానించాడు.

ముస్లింలీగ్‌ను మళ్ళీ రంగంలోకి తెచ్చాలనీ అందునా దక్షిణ భారతములో ముస్లింలీగ్ రాజకీయాలలో జోరలడాలనీ భావించడం జాతి ప్రయోజనాలకు తద్రాపి ముస్లింల ప్రయోజనాలకు భంగకరమని ఆయనపేర్కొన్నాడు. భారత రాజ్యాంగంలో జాయింట్ ఎలక్టొరేట్ పద్ధతిఉన్నందున మతపాక్షిక సంస్థల అవస్యకత ఏమాత్రం లేదని హఫిజుర్‌రహమాన్ తెలిపాడు. భారత ముస్లింల ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి తత్వాలను జమయత్ నిరసిస్తుందని ఆతడు ధ్రువపరచాడు.

సింగరేణి కాలరీస్‌లో బొగ్గు ఉత్పత్తి

హైదరాబాద్, అక్టోబర్ 24

సింగరేణి కాలరీస్ కంపెనీ రెండవ పంచవర్ష ప్రణాళికా గరిష్ఠపరిమితిని అందుకొనుటకై పురోగమిస్తున్నది. 1956 సెప్టెంబర్ నెలలో 153164 టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినది. ఇంత ఎక్కువ ఉత్పత్తి గడచిన ఏ నెలలోను కాలేదు.

కన్యాకుమారివద్ద గాంధీ స్మారక మందిరం

త్రివేంద్రం, అక్టోబర్ 24

కన్యాకుమారి అగ్రంవద్ద గాంధీ స్మారక మందిరానికి అక్టోబరు 30 న రాష్ట్రపతిచే శంకుస్థాపోత్సవం జరిపించడానికి తిరుకొచ్చిన ప్రభుత్వం తలపెట్టింది.

దాన్ని గాంధీస్మారక మందిరం అని పిలుస్తారు.

ఐక్యరాజ్య సమితి యుద్ధ భయాన్ని తొలగించాలి

రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, అక్టో 24

ఐక్యరాజ్య సమితి, దానిశాఖలూ వివిధ సంస్థలు ప్రపంచ శాంతిని పరిపోషించి అన్ని యుద్ధాలనూ, యుద్ధ భయాన్ని పూర్తిగా తొలగించివేసే సమర్థ వంతమైన పరికరంగా రూపొందాలని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఒక సందేశంలో పేర్కొన్నారు.

నేడు ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ఒక సందేశాన్నియిస్తూ సూయజ్ కాలువ సమస్య చాల విషమరూపం దాల్చడంవలన శాంతిని కోరేదేశాలన్నిటి సహృద్భావానికే ఆ సమస్య సవాలుగా పరిణమించినదన్నారు. శాంతియుత పరిష్కారానికి ముందు చర్చలు జరపడానికిగాను ఐక్యరాజ్యసమితి భద్రతామండలి కొన్ని సూత్రాలను రూపొందించడం వాటికి అందరూ ఆమోదించడం సంతోషదాయకమని ఆయనన్నారు.

రాష్ట్రపతి సందేశంలో యింకా యిలా ఉంది. ప్రపంచదేశాలు స్వాతంత్ర్యం, సౌభాగ్యాల వైపు పురోగమిస్తుండగా శాంతియుత సంప్రదింపులద్వారా అన్ని విభేదాలన్నీ పరిష్కరించే అంతర్జాతీయ సంస్థ ఆవశ్యకత ఉన్నది. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి ఆశయాలు ఉదాత్తమయినవి. నేటి దినం మనం ఆ ఆశయాల సాధనకు ప్రయత్నాన్ని పైకొనాలి"

పంత్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ అక్టోబర్ 24

కేంద్ర హోంమంత్రి శ్రీ జి.బి. పంత్ యీఉదయం 10-30 గంటలకు ఇందోర్‌నుండి విమానంలో అయనలుదేరి ఢిల్లీచేరారు.

కుల్‌జమ్

అకస్మికంగా వచ్చే ప్రతిరోగానికిచికిత్స

అన్నివిధాల నొప్పులకు, దెబ్బలకు గాయములకు, వాపులకు, ప్లేగు కాట్లు, విషపురుగుల కాట్లకు దివ్యౌషధం. సర్వవిధాలపాట్ట నొప్పులను మాన్పును.



ఒకసీసాసదాసమీపంలో ఉంచుడి

పెల— 3 మాసాలు— 0-6-0
6 మాసాలు— 0-11-0
1 తులము — 1-4-0

అహమద్ అండ్ కంపెని.
హైదరాబాద్ (ఆం.ప్ర.)

దీపావళికి

చేనేత చీరెలు, బ్లౌజుబట్టలు, ఇతరవస్త్రములు నూతన రకముల నవీన స్టాకు వచ్చినది.

దయచేయండి.

స్వదేశీ క్లాత్ స్టోర్స్

గౌలీగూడ, హైదరాబాద్- (ద)

A. A

నెహ్రూ ముందు సత్యాగ్రహం

స్త్రీలచే చేయించాలని మజ్దూర్ సంఘ సమ్మె కమిటీ నిర్ణయం

హైదరాబాద్, అక్టో 23

ఆంధ్ర ప్రదేశ్ ప్రారంభోత్సవ సందర్భంలో హైదరాబాద్ కు ప్రధానిగా వచ్చినప్పుడు ప్రారంభించనున్న సత్యాగ్రహం విషయమై కార్యక్రమాన్ని రూపొందించడానికి నేటిరాత్రి సమావేశమైన మజ్దూర్ సంఘ సమ్మె కమిటీ శ్రీ గోవిందారి, మహబూబ్‌ఖాన్, గండయ్యలతో ఒక ఉపసంఘాన్ని నెలకొల్పినది.

ఈ సత్యాగ్రహంలో సమ్మెదారులపై ఆధారపడి ఉన్న స్త్రీలే పాల్గొనాలని సమ్మె కమిటీ నిర్ణయించినది. ప్రశాంత సత్యాగ్రహం ప్రారంభించాలని ముందు సంకల్పించబడింది. కానితరువాత ఆ భావం విరమించుకోబడింది.

ఇంతకు ముందు పూర్వాదీలో కార్మికుల సమావేశం జరిగింది, మజ్దూర్ సంఘ నాయకులందు ప్రసంగించారు.

భారతదేశంలో ట్రంకు టెలిఫోను కేబుళ్ళ తయారీ

కొత్తఢిల్లీ, అక్టోబర్ 23

పశ్చిమబెంగాలులోని రూపనారాయణపూర్‌లోగల భారత ప్రభుత్వ హిందుస్థాన్ కేబుల్ ఫ్యాక్టరీలో ట్రంకు టెలిఫోన్ లైనులకు అవసరమైన టెలిఫోన్ కేబుళ్ళు తయారు చేయడానికి ప్రత్యేక కృషి జరుగుతున్నది.

ఆ ఫ్యాక్టరీ 1954లోనొకసారి ఉత్పత్తి ప్రారంభించింది. టెలిఫోను కేబుళ్ళను తయారు చేస్తున్న ఫ్యాక్టరీ ఇండియాలో అదొక్కటే. 1956 ఏప్రిల్ 1 నుంచి అక్టోబరు 6 వరకూ ఆ ఫ్యాక్టరీ 300 మైళ్ళ పొడవుగల విడి టెలిఫోను కేబుళ్ళను తయారు చేసింది. ట్రంకు టెలిఫోను కేబుళ్ళ ఉత్పత్తి 1958లో ప్రారంభం కాగలదు.

రోటరీక్లబ్

(స్వ. వి.)

వరంగల్, అక్టో 24

"ఒకదేశానికి మరొకదేశానికి మధ్యగల సంబంధాలను స్నేహపూర్వకంగా గట్టిపరచుట, అంతర్జాతీయంగా అన్నిదేశాలమధ్య సౌభ్రాతృత్వం పెంపొందించుటయే రోటరీ క్లబ్బు ప్రధానలక్ష్యమని రోటరీక్లబ్బు 54 జిల్లా గవర్నరు, శ్రీ ఆర్-తిధండారిగారు గత బుధవారం వరంగల్ రోటరీక్లబ్బునకు పట్టప్రదానంచేస్తూ అన్నారు.

ఈ పట్టప్రదానోత్సవ సమావేశానికి జిల్లాకలెక్టర్ శ్రీ అనిల్ దేశాయి అధ్యక్షతవహించారు.

భండారిగారు రోటరీక్లబ్బు స్థాపనగురించి దాని విధానమునుగురించి కూడా విపులంగా తెల్పినారు. ఇది ఏమతవర్గములకుకూడా సంబంధించినదికాదని అన్నారు.

శ్రీ అనంతరామ్ హైద్రాబాద్ రోటరీక్లబ్బు కార్యదర్శిగారు మాట్లాడుతూ తన క్లబ్బుతుధ్యా వరంగల్ క్లబ్బుతుధ్యా స్నేహభావం పెంపొందించడానికి ప్రయత్నిస్తానని అన్నారు.

తర్వాత వరంగల్ రోటరీక్లబ్బు కార్యదర్శి శ్రీ డా॥ వెంకటరావుగారు ప్రముఖులనందేశాలను స్వాగతించారు.

శ్రీ అనిల్ దేశాయి మాట్లాడుతూ కాలు మొదటిసారిగా రోటరీక్లబ్బులో చేరినది ఇక్కడనేఅనివరంగల్ రోటరీ క్లబ్బు అభివృద్ధిగురించి మాట్లాడినారు.

తర్వాత కుమారి నీరాజాంకటరావ్, కుమారి రంగనాథకగారలచే భరతనాట్య ప్రదర్శనలు జరుపబడినవి.

కల్లుగీత పారిశ్రామికుల ఇబ్బందులు

గత మూడునెలలనుండి వరంగల్‌లో కల్లుగీత పారిశ్రామికులచే, కంట్రాక్టర్ యొక్క విధానమును గురించి పెద్దవంచలనం జరుగుతూయున్నది కాని ఇంతవరకు అధికారులుగాని ప్రజలుగాని ఎట్టిచర్యనైనా కనట్లు కానరాదు. ముఖ్యంగా ప్రభుత్వోద్దేశము మద్యపానమును నిషేధించి, ఆ పారిశ్రామికులకు జీవన భృతినికల్పించటము, లేక వేరేఇతర మయినసంస్థలు కొంత వారికితగినంత పని కల్పించటమే, కాని వరంగల్ పారిశ్రామికులు ఇటు పనికల్పించబడకా అటు కంట్రాక్టర్ వారికి కొద్దిలాభంమీద ఇవ్వకపోవుట, మరియు ఇతరజిల్లానుండి కల్లు "మద్యమును తెచ్చి నీసాలలోనింపి అమ్ముట, కనీసం స్థానిక పారిశ్రామికులనైనా పనిలో పెట్టుకొనకపోవటంవల్ల వందలాది పారిశ్రామికులు నిరుద్యోగులై పోయినారు.

ఈ విషయమును అమూలాగ్రంగా తెల్పుతూ స్థానిక కల్లుగీత పారిశ్రామికసంఘంవారు జిల్లా కలెక్టర్‌కు రెండుమూడుసారులు విజ్ఞప్తి చేసినారు కాని అది ఏమంతపనిచేసినట్లు అగపడుటలేదు. ఈ విషయంలో గత్యంతరంలేక పారిశ్రామికులు అహింసాయుత సత్యాగ్రహంచేయుటకు నిర్ణయించుకొన్నారు. సత్యాగ్రహం 26వ తేదీన ప్రారంభించనున్నట్లు పారిశ్రామికసంఘ అధ్యక్షుడు తెల్పినారు.

"ప్రభుత్వం ఇదివరకు సహకార సంఘాలకు ఈ కంట్రాక్టుఇస్తామని ఈసంవత్సరం ఇవ్వకపోవటమువల్లనూ, పారిశ్రామికులు గీత మీదనే ఆధారపడియుండుట వల్లనూ, వారు పనిలేకుండా యున్నారని కావున తిరిగి పేలంపెట్టి పారిశ్రామిక సహకారసంఘాలకు పొందుపాటుచేయాలని కోరబడుతున్నది. ఐతే ఈసంఘాలకు పరవతిలేదని ప్రభుత్వం మొదట నిరాకరించుట చాలా అన్యాయం. పరవతికలిగినచో సహకార సంఘాలెందులకు. కావున పరిస్థితులు విషమించకముందే వెంటనే ప్రభుత్వం జోక్యం కలిగించుకొని పరిస్థితులను చక్కదిద్దవలెనో, లేకపోయినచో చాలావిషమించగలవని పారిశ్రామికులు కోరుతున్నారు.

మొరాకో రాజు ముందు జాగ్రత్త

ట్యునిస్, అక్టో 24

మొరాకో సుల్తాన్ మహమ్మద్ కొన్ను ట్యునీషియా నాయకులతో సంప్రదింపులు జరిపిన అనంతరం త్వరలో తిరిగి స్వదేశానికి వెళ్ళిపోవుట ఖాయంచి విమానాన్నిగాని, ఫ్రెంచి పైలట్ నడిపే విమానాన్నిగాని ఉపయోగించుకొనరాదని నిశ్చయించుకున్నాడు.

సెంట్రల్ రైల్వే పనివారలు

డిమాండ్ల సాధనకై సమ్మెతలంపు

సికింద్రాబాద్, అక్టో 24

రైల్వే పనివారల ఇబ్బందులను తెలుపుతూఒక మెమొరాండమును రైల్వే అధికారులకు సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘము సమర్పించినదని సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘ అధ్యక్షులు ఎస్. ఎమ్. శుక్లా పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

శ్రీ శుక్లా 22వ తేదీన సికింద్రాబాద్‌కు వచ్చారు. సెంట్రల్ రైల్వే పనివారలు జరుపదలచే సమ్మెకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సృష్టించడానికి అందుకు అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి వీరిరాక ఉద్దిష్టమైఉన్నది. రైల్వే కార్మికుల ఇబ్బందులలో ముఖ్యమైన వాటిని పేర్కొన్నారు కొత్తపే కమిషన్‌ను నియమించాలని శాశ్వతికపద్ధతిగా వేతనములందు 25 శాతము హెచ్చించాలని కనీసపు భత్యములో 50శాతము పెంచాలని మూడు సంవత్సరాల సర్వీసు కలవారి సందరిని ఉద్యోగాలలో స్థిరతరచాలని శాశ్వతికంగా తీసుకోన పనివారలకు వేతనము అలవెన్సు స్టాఫ్‌కు ఇస్తున్న వేతనాన్ని అనుసరించే ఇవ్వాలని నాల్గవ తరగతి ఉద్యోగులకు సెలవు సౌకర్యాలు మూడవ తరగతి ఉద్యోగులకు ఇచ్చినట్లుగానే ఇవ్వాలని బోనసును పెంచాలని, హెల్తు ఇన్సూరెన్స్ స్కీము కార్మికులకుగూడా వర్తింపచేయాలని అందరికి సరియైన గృహవసతిని కలిగించాలని వర్క్‌షాప్‌లో వారానికి 42 గంటల పని ఉండాలని మేనేజ్‌మెంట్‌లో కార్మికుల పాల్గొనవలెనని నిపుణత ఉత్పత్తి హెచ్చింపును బట్టిజీతమును హెచ్చించాలని రైల్వే కార్మికసంఘాల గుర్తించాలని వీరుకోరారు.

రైల్వే యొక్క ఏ ఉద్యోగికి కనీసం నూరు రూపాయలకన్నా తక్కువ వేతనం ఉండరాదని యూనియన్ కోరుతున్న దన్నారు. సెంట్రల్ రైల్వేలోగల 170000 పనివారలలో 80 శాతము తాము తలపెట్టిన సమ్మెలో పాల్గొనగలరని తెలిపారు శుక్లా.

ఆంధ్రదేశ అవతరణోత్సవాలు

సికింద్రాబాద్, అక్టో 24

లలితకళలు తెలుగు బిడ్డలకు కన్నతోనేర్పిన విద్యలు, సాహిత్యం సంగీతం, నాటకం, నృత్యం, శిల్పం, చిత్రలేఖనం యిత్యాది అన్నికళలలో చిరకాలంనుండి తెలుగుదేశం ప్రసిద్ధికెక్కింది. విస్తృతాంధ్ర రాష్ట్రం అవతరిస్తున్న యీ పరిశ్రమక సందర్భంలో సాంస్కృతిక సంబంధమయిన కార్యక్రమాలు ఏర్పాటుచేసుకొని వైభవోపేతంగా ఉత్సవాలు జరపాలని సికింద్రాబాద్‌లోని వివిధ సాంఘిక, సాంస్కృతిక, సంస్థలు, తీర్మానించియున్నవి.

మహబూబ్ కాలేజి హైస్కూల్‌లో 1వ నవంబర్ నుండి 4వ నవంబరు 1956 వరకు సంయుక్తంగా జరుగు యీ ఉత్సవాలలో సంగీత సభలు, సాహిత్యగోష్ఠి, నృత్యాలు, నాటకాలు, బిల్లం కార్యక్రమం, యిత్యాది జరుపుటకు నిర్ణయించబడినది- ఈ ఉత్సవాలలో పాల్గొనే సంస్థలు ఇవి.

మహాత్మాగాంధీ గ్రంథాలయం, జాతీయ యువజన సంఘం. దయానంద్ సందేశ పాఠశాల, యువజన సంఘం, గమాస్తా సంఘం, శివాజీనగర్ యూత్స్ అసోసియేషన్, అర్యవైశ్య సంఘం, వైశ్య యువజన గ్రంథాలయం, భోలాశంకర్ ఉచిత పాఠశాల, కన్యాపాఠశాల: రాజశ్రీసాహిత్య కళాపీఠం, నవ్యసాహితీ సమితి, ఈశ్వర ప్రాథమిక పాఠశాల, మహాబీర్ సమాజం, చైతన్య నాట్యకళా మండలి, అశోక గ్రంథాలయం, గాంధీ స్మారక గ్రంథాలయం, వినోదా క్లబ్, హిందీ ప్రచారసభ, భారతయువక సమాజం, పాండురంగ భజనమందిరం, లక్ష్మీటుటోరియల్ ఇన్‌స్టిట్యూటు, యూత్స్ అసోసియేషన్, రాజేశ్వర గ్రంథాలయం, భోలాశంకర్ గ్రంథాలయం.

అక్టోబర్ 30వతేదీ సాయంత్రం 5 గంటలకు ఉస్మానియా గ్రాజ్యుయేట్స్ అసోసియేషన్ సమావేశం ముత్రంజాహిరోడ్‌లోగల ఎన్జి విషన్ కమిటీ ఆఫీసులో జరుగగలదు.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

శుక్రవారం, అక్టోబరు 26

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00(తె.వా), 7-15 కార్యక్రమ వివరణ ఆర్. జానకీదేవి 7- 45 భ. వా, 8-00 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 యశోదాబాయి: ఖయాల్ లలిత్ (విలంబిత్, ద్రుత్) 8- 45 మహమ్మద్ యాసీన్, బృందం 9-00 త్రిసార సమాప్తి.

మ॥ 12 30 గీత్ (రి), 12- 50 మ. వా, 1- 00 మహిళా సమాజం సర్వకూణ: రమాదేవి 'ఇంటా, బయటా' వార్తాసమీక్ష స్త్రీల పాటలు మాస్టరు కర్ణాటక సంగీత విద్వాంసులు: త్యాగరాజ ప్రసంగము పోతన భక్తిరసము ప్రసంగము ఇస్టాగోష్ఠి 1 45 వయోలిన్ (రి), 1 50 తె- వా, 2- 00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 మహమ్మద్ యాసీన్ బృందం 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీత పాఠం 6 00 మరాటీలో కార్యక్రమము 6-30 గ్రామసీమ వ్యవసాయ విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు గీతావళి: డి. సుశీల వార్తలు, అభిప్రాయాలు బజారు ధరలు, వాతావరణము 7- 00 తె వా, 7-15 గ్రామసీమ వీటిని అశ్రద్ధచేయకండి, కాలరోజులుగా వుంటూన్న దగ్గు జ్వరసంగము గీతావళి- డి సుశీల 7-30 జి. కె. రంగాచారి (శుద్ధాన్ నుండి రిలే) 9- 00 అ.-వా, 9- 15 ఉ- వా, 9-30 గీతావళి: డి. సుశీల 9-45 యశోదాబాయి: ఖయాల్ విలంబిత్ ద్రుత్ (తీనితాళ్) తుమ్రీ 10-30 ప్రసారసమాప్తి.

వాడవల్యువ్యాపారరులు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941

(కర్దారు రేట్లు)

హైద్రాబాద్, 24-10-1956

120 రేట్ల పల్లా ఒక్కంటికి

దొడ్డు బియ్యం	51-0-0	53-8 0
సంబర్లు	54 0-0	56-0-0
సాంబర్లు	61-0-0	64-0-0
నూకలు	42 0-0	44 0-0
కరంగల్ సాం॥	63 0-0	67-0-0
కందులు పెద్దవి	45-0-0	48-0-0
కందులుతిన్నవి	41-0 0	43-8-0
మినుములు	51-10-0	52-0-0
సెనగలు	38-0-0	42-0-0
శెల్లం	44 0-0	48 0-0
శెల్లబొన్నాలు	48-0-0	53 0-0
పచ్చబొన్నాలు	36-0-0	40-0-0
మిరపకాయలు	150-0-0	250-0-0
కొడ్డుమిర్చి	160-0-0	178-0-0
పసుపు	55-0-0	75-0-0
పెసర్లు	47 0-	49-4-0
ఉల్లిగడ్డ కొత్తది	10-0-0	16-0-0
ఉల్లిగడ్డ పాతది	15-0-0	25-0-0
చింతపండు కొత్తది	41-0-0	58 0-0
యెర్రనువ్వులు		97-0-0
తెల్లనువ్వులు	104-0-0	130-0-0
ఇలాతిపలుకుచి॥ (నం॥ 1.8)		47-0-0
భోఫనశక్కరి (నం॥ 1 8)		89-8-0
ఆముదాలు		57-0-0
పెద్దకంకిపత్తి	59-0-0	60-0-0
చిన్నకంకిపత్తి	55-0-0	57-0-0
శనగపప్పు	55-0-0	56-0-0
ఎనరపప్పు	65-0-0	68-0-0
మినుపపప్పు		74-0-0
బంకపిండి		46-0-0
శనియాలు	56-4-0	63-12-0
పులవలు	35-8-0	25-12-0

12 రేట్ల పుణుకు

అల్లం	3-0-0	4-0 0
వెల్లుల్లిగడ్డ	8 0-0	9-0 0
పల్కుమూకు		15 4 0
ఆలుగడ్డ	4 0-0	4-2 0

డబ్బు మిగల్చటానికి ప్రతిది ఇంటివద్దనే కుట్టండి



ఉషా

కుట్టు యంత్రము

తయారు చేయు వారు

దిజైఇంజనీరింగ్ వర్క్స్,

కలకత్తా

హైదరాబాదు కొరకు సోల్ ఏజెంట్లు

నాథూ లాల్ జీ

రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్(ఫోన్ 6415)

గౌ॥ పాండ్రి హైదరాబాదు-ద(ఫోన్: 5118)

ప్రతి ముఖ్యపట్టణము, జిల్లాలో ఏజంట్లు

దీపావళికి మీకు కావలసిన దుస్తులకు

దయచేయండి

నీలకంఠం నరసింలు

క్లాత్‌మర్చంట్, సుల్తాన్‌బజార్

(కోఠివద్దగర) హైదరాబాద్-(ద) ఫోన్: 4907.

సిల్కు, జార్జెట్, క్రేప్, నూలు చీరెల

(ప్రతి గం॥ నుండి 9 గం॥ వరకు)

లో నవీనరకముల గొప్పస్టాకునుండి మీఅభిరుచికి తగినది ఎన్నుకొనుడు మరియు బాడీ పీసులు ధోవతులు తిన్నిక్లాత్ సూటింగ్స్ & షర్టింగ్స్

A. A.

నేడు

తగ్గింపు ధరలపై సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు

శోభనాచల వారి

"పల్లెటూరి పిల్ల"

(తెలుగు)

తా, అంజలి, నాగేశ్వరావు, ఎన్. టి. రామారావు.

అశోక్ — హైద్రాబాద్.

(Trupix)

6 వ సంయుక్త వారము

నవకేతన్ వారి 'ఫన్‌తూస్'

తారాగణం:- దేవానంద్, శీలారమణి, కుమ్ కుమ్.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

(Trupix) జగత్ పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారము.

మోహన్ నేగల్ వారి 'వ్యాధిల్లి'

తా॥ వైజయంతిమాల, కిషోర్‌కుమార్.

లిబర్టి హైద్రాబాద్. రాయల్ హైద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

4 వ మహత్తర వారము

మహత్తర ఆకర్షక సాంఘిక చిత్రము చూచి ఆనందించండి.

ఆనందా వారి

'మేలుకొలుపు'

(తెలుగు)

తారాగణం: జమున, బి.సరోజాదేవి, శ్రీరాం, సి.యస్.ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు.

సాగర్ హైద్రాబాద్. ప్యారమౌంటు సికింద్రాబాద్.

Trupix ఫ్రమియా రిలీజ్.

...లను తరువాతి ఐదు సం॥లలో (1956-61) సవభారత నిర్మాణ మహత్కార్యసాధన కొరకు ఖర్చుపెట్టనున్నారు. ఈ మొత్తము ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఖర్చులకై వినియోగించిన 2,356 కోట్ల రూపాయల మొత్తమునకు రెట్టింపుకంటె అధికమైనది.

ప్రథమ ప్రణాళికలో ప్రాధాన్యం యివ్వబడ్డవి:

(1) వ్యవసాయము (2) నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి (3) సాంఘిక సేవ.

రెండవ ప్రణాళికలో ప్రధానమైనవి:

(1) పరిశ్రమలు—అందులోనూ ప్రత్యేకముగా పెద్ద పరిశ్రమలు (2) రహదారి మరియు సమాచార సౌకర్యాలు (3) ఆర్థిక సాంఘిక సేవ.

ఖర్చుల పంపకం:

(కోట్ల రూపాయలలో)

	ప్రథమ ప్రణాళిక	ద్వితీయ ప్రణాళిక
వ్యవసాయం మరియు సాంఘీకాభివృద్ధి కార్యక్రమాలు ...	357	568
నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి ...	661	913
పరిశ్రమలు మరియు లోహశాస్త్రము	179	890
రహదారి మరియు సమాచార సౌకర్యాలు ...	557	1,385
సాంఘిక సేవ, గృహనిర్మాణం మరియు పునరావాస కార్యక్రమాలు	533	945
ఎల్లకాల ఖర్చులు ...	69	99
	2,356	4,800

"అభయమాటగా చెప్పవలెనంటే. ప్రణాళిక అనగా చేతినిండా పని, ప్రణాళిక అనగా సువ్యవస్థితమూ, సమాలోచితమూ అయిన పరిశ్రమ మరియు రాష్ట్రము సంపద సమష్టి సంపదయొక్క సద్వినియోగము. ఇందులో ప్రధానమైనది జనబలము. దీనివంతా సమష్టి ప్రజానీకానికి అత్యంతంగా అనుకూలించులాగ, మరియు ప్రజానీకముయొక్క సమష్టి లాభంకొరకు సద్వినియోగపరచనగును."

-జవహర్‌లాల్ నెహ్రు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక

రాష్ట్ర పురోభివృద్ధికొరకు

DA-56/101

బహిరంగ ప్రకటన

పద్మశాలి సిరపురం, వెంకటనర్సు రాజయ్య వయస్సు 24 నివాసము వెలశాల, పోస్టు కొత్తపల్లి జిల్లా కరీంనగర్ గారు ఈ నోటీసు ద్వారా ప్రజలందరికి తెలియజేయడమేమనగా:-

నేను మరియు మా అన్నయగు మల్లయ్య రాజయ్య వత్తమ్మదు ఈరయ్య రాజయ్య తండ్రియగు రాజయ్య మల్లయ్యగారి ఒక ఇల్లు మరియు ఇంటి ఇరుప్రక్కలగల సుమారు రెండువందల చదరపు గజముల భూమి, ఇంటిపడ్డగల మరికొంతస్థలము వెలశాల గ్రామములో పైతెలుపబడిన వారిహక్కు, అధీనములో నున్నది.

ప్రస్తుతము 'నాతో మల్లయ్య రాజయ్య సంబంధము తగినవిధముగా లేనందున మొత్తం ఇల్లు మరియు తడికెర భూముల నుండి నా హక్కును తొలిపివేయడానికి మా అన్నయగు మల్లయ్య రాజయ్యగారు దౌర్జన్యముగా ప్రయత్నించుచున్నారు.

అందుచేత వారు స్వంతఅవసరముకొరకు తెచ్చుకొన్న అప్పుల కొరకు మొత్తం ఇల్లును మరియు భూమిని అమ్మేక్రయపత్రమును చేసినారు.

అందుకొరకుగాను ఉమ్మడి హక్కుదారుని బాధ్యతతో ప్రజలందరికి తెలుపడమేమనగా మొత్తం ఇల్లును లేక భూమిని ఎవరైనాగాని మల్లయ్య రాజయ్య మరియు ఇతరుల తరఫున కొనడమేగాని లేక వాటికి సంబంధించిన ఎలాటి వ్యవహారము జరుపరాదు. అందుకు నేనుమాత్రం అంగీకరించను. పై నోటీసును లెక్కచేయక కొనడము మరియు కుదువపెట్టడము లేక ఇతర వ్యవహారములు జరిపినచో ఆ వ్యక్తిపై చట్టరీత్యాచర్య తీసుకోబడును మరియు దానికొరకు అయ్యే కర్చులు మొత్తం నష్టపరిహారములును తగినరీతిగా తీసుకోబడును.

ఇట్లు

సిరపురం రాజయ్య కొమారుడు వెంకటనర్సు.

టెండరు నోటీసు

ఈ క్రింది మిషనరీ సామానులు కొనుటకు 1956 నవంబరు 10 వ తేది సా॥ 4-0 గం॥ లోపు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. సింగిల్ డెమ్మి సైజు జపాన్ వార్ పెడల్ సిలెండ్రికల్ ప్రింటింగ్ మిషన్ మంచికండిషనులో పనిచేయుచున్నది.
2. 18" పేపరుకటింగ్ మిషన్ మంచి కండిషనులో పనిచేయుచున్నది.

సంబంధించిన టెండరుదారులు పై మిషనులను మా సెంట్రల్ అసోసియేషనుకు అనుబంధించిన సేత ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేయు వేళలయందు తనిఖీచేసుకొని, రెండిటికి గాని లేక ఏ ఒక్కదానికయిన టెండరు పంపవచ్చును.

కార్యదర్శి

హైద్రాబాద్ హ్యాండ్ లూమ్ వీవర్స్ సెంట్రల్ కో ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్

నారాయణగూడ, హైద్రాబాద్.

26-10-1956 నుండి గొప్ప విడుదల

జె. హెచ్. ఫిలిమ్స్

"కాలా-చోర్"

తా॥ చిత్రా, అమర్‌నాథ్, సుందర్, రణ్‌ధీర్, కుమ్‌కుమ్.

ఒకే పర్యాయము:

స్టేట్ పిక్చర్ హౌస్ చిత్రా

హైద్రాబాద్. సైఫాబాద్. సికింద్రాబాద్.

(Trupix) సుందర్ పిక్చర్ నర్యూట్ విడుదల.

రేపు సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల

దేశాయ్ ఫిలిమ్స్

"ఆలంఆర"

తారాగణం: చిత్రా, దిల్‌జిత్, మారుతి, మిశ్ర.

క్రిష్ణా తాజ్‌మహల్

హైద్రాబాద్. మల్లేపల్లి

మినర్వా సికింద్రాబాద్.

Trupix. గిరీష్ చిత్రా విడుదల.

5 వ వారము

రాజ్ కపూర్ వారి

"జాగ్‌తే రహో"

నటీనటులు: రాజ్ కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారిసన్యాల్, నెమో, మోతిలాల్.

దిల్‌షాద్ హైద్రాబాద్.

(Ojma) నవయుగ రిలీజ్.

నేపాల్‌కు రాష్ట్రపతి వందనం

ప్రథమప్రణాళికకు ఇండియా సాయపడగలదని

భాట్నాండు, అక్టో 24

"నేపాల్ ప్రజలకు భారతప్రజల శాంతిసౌహార్ద సందేశాల నందజేయడానికి నేనువచ్చాను" అని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నిన్న లలితాపూర్ పట్టణంలో పౌరసన్మానానికి సమాధానమిస్తూ అన్నారు. ఈ నగరం భాట్నాండుకు రెండుమైళ్ళ దూరంలో ఉన్నది- నేపాల్ ప్రధాన పట్టణాల్లో యిదొకటి.

పౌరసన్మాన నగర మున్సిపాలిటీ అధ్యక్షుడు తన సన్మానపత్రంలో ఇండియా శాంతికిచిహ్నమని రాష్ట్రపతి నవభారత నిర్మాతఅని పేర్కొన్నారు.

రాష్ట్రపతి ప్రసాద్ తన ప్రసంగంలో నేపాల్ ప్రజల మత సహనమును అభినందించారు. ప్రపంచానికి శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని చాటగలశక్తి నేపాల్‌కుగల దని నేపాల్ ప్రజలలోగల మత సహనాన్ని భారతదేశంనేర్చుకుంటే భవిష్యత్తులో ఇండియా గొప్ప దేశం కాగలదని డా॥ రాజేంద్రప్రసాద్ అన్నారు.

నేపాల్ ప్రభుత్వంచేపట్టిన ప్రథమపంచవర్షప్రణాళికకు భారతప్రభుత్వం పూర్తిగాసహకరిస్తుందని సహాయపడుతుందని రాష్ట్రపతి హామీయిచ్చారు.

దాదాపు 50 వేలమంది ప్రజలు రాష్ట్రపతి పౌరసన్మానసభకు హాజరయ్యారు.

రాష్ట్రపతి అనేక నిర్మాణసంస్థలనుకూడ నిన్న సందర్శించారు.

కర్నాటకులకు దుర్గాబాయిఉద్బోధ

హైద్రాబాద్, అక్టో 24

కేంద్రసాంఘిక సంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ కర్నాటక సాహిత్య మందిర సభ్యులసమావేశంలో మాట్లాడుతూ కొందరుసభ్యులు రాష్ట్రాలపునర్నిర్మాణంవల్ల దూరమైపోతున్నారన్న చింతవలదని ఆంధ్రప్రదేశ్‌లోకర్నాటకసాహిత్యమందిరానికి తగినన్యాయం లభించగలదని కరాచురించారు.

ప్రతిభాష పెరుగవలసినదే. ఢిల్లీలోకూడా ఆంధ్రులకు, తమిళులకు కన్నడిగులకు వేరేవేరే సంస్థలున్నాయి. భాషావాద మైనార్టీలుగాదెబ్బతింటామేమోనని ఎవ్వరూ భయపడనవసరంలేదని ఆమె అన్నారు.

కన్నడిగులు తమమహిళలు, తమపిల్లలభవిష్యత్తుకి పాటుపడవలసిందని ఆమె కోరారు- కర్నాటకరాష్ట్రంలో లేకపోయినా కర్నాటక సాహిత్య మందిరంవంటి సాంస్కృతికసంస్థలకు మైసూరురాష్ట్రం సాయపడకూడదని ఎక్కడాలేదు. ఢిల్లీలోఉన్న ఆంధ్రశాఖలకు ఆంధ్రప్రభుత్వం కొంతమొత్తాన్ని గ్రాంటుగాయిస్తున్నది. రాష్ట్రేతరప్రాంతాలలోఉన్న ప్రాంతీయసాంస్కృతికసంస్థలు నిజంగా సాంస్కృతిక ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయన్న మాట అని శ్రీమతి దుర్గాబాయి అన్నారు.

మందిరఅధ్యక్షుడు శ్రీ జి. వి. సులేఖాని కృతజ్ఞతలు తెలిపారు-

.....

టునీషియాలో ప్రశాంతత

ట్యునిస్, అక్టో 24

ఫ్రాన్సు అధికారులు నిన్న ఉదయం ఐదుగురు అల్జీరియా నాయకులను అరెస్టు చేసినందుకు నిరసనగా మొత్తం ట్యునీషియాలో నిరసన సూచకంగా సమ్మె జరిగి నేటి అర్ధరాత్రి ఆపుచేయబడిందని అధికార వార్తల భోగట్టా. నేడు నగరంలో ప్రశాంత వాతావరణం ఏర్పడింది.

ఈ నెల 26వ తేదీనుండి నవంబర్ 1 తరకు అగ్ని నిరోధక వారం జరుగుతుంది. అగ్ని ప్రమాదాల నివారణకు అనుసరించవలసిన విధులగూర్చి బహువిధాల ఈ వారం సందర్భంలో ప్రచారం చేయబడుతుంది.

ఉజ్జయినిలో విక్రమ విశ్వవిద్యాలయం

పండిత్ పంత్ చే శంకుస్థాపన

ఉజ్జయిని, అక్టో 24

ఉజ్జయిని విక్రమ విశ్వవిద్యాలయానికి శంకుస్థాపనచేస్తూ గతరాత్రి కేంద్ర హోంమంత్రి పండిత్ పంత్ సంస్కృతభాషనుపునరుజ్జీవింపచేయాలని అంతా ఈ దేవభాషను నేర్చుకోవాలని కోరినారు.

"భారతదేశపు అన్ని భాషలకు సంస్కృతం మాతృస్థానాన్ని వహిస్తున్నది. సంస్కృతంతోనే దేశభాషలు పరిపుష్టమైనవి అన్ని శాస్త్రాలకళలు వృత్తులనుగూర్చిన విజ్ఞానం సంస్కృతంలోకలదు. అందువల్ల సంస్కృతాన్ని నేర్చుకొని ఉపయోగంలోనికి తెచ్చుకోవాలి" అని అన్నారు పంత్.

శంకుస్థాపన చేయబడిన విక్రమ విశ్వవిద్యాలయంలో సంస్కృత భాషా బోధనకు అవకాశం కలదు. భారతదేశపు అతిపురాతన పట్టణాలలో ఉజ్జయినినగరంఒకటి. భౌగోళికంగాను, సాంస్కృతికంగాను ఇది కీలకస్థానాన్ని ఆక్రమించి ఉన్నది- పూర్వకాలంలో గొప్ప విజ్ఞానపీఠమైన ఇక్కడ విశ్వవిద్యాలయం తెరువబడటం ఎంతో అర్హమైన విషయం అని గోవిందవల్లభపంత్ నుడివారు. ఇక్కడ పూర్వం జ్యోతిషశాస్త్రంలో కాలా పరిశోధనలు జరిగినవి సంస్కృతంలో కావ్యకాలు పెక్కు రచింపబడినవి అని అన్నారు.

హైద్రాబాదు రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ

హైద్రాబాద్, అక్టో 24

హైద్రాబాదు రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ స్థాయి సంఘ సమావేశము 21 అక్టోబరు న ఉదయం 10 గంటలకు శ్రీ కాలూరి వీరశరణంగంగుప్త గారి అధ్యక్షతలో వైశ్య విద్యార్థి వసతి గృహము ఆవరణలో జరిగినది. ఈ క్రింది తీర్మానములు అంగీకరించబడినవి:

హైద్రాబాదు రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభయను పేరుతో నడుపబడుచున్న సంస్థకు "ఆంధ్ర ప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ"యని పేరు మార్చుట నల్లగొండ మహాసభకు పూర్వముగల నియామావళిని అమలు పరుచుట. నియమావళి సూత్రము 8 లో ఈ క్రింది సవరణలను చేర్చుటకు ఏకగ్రీవముగా తీర్మానించుచున్నాము.

ప్రతినిధ్యములేని ప్రదేశములనుండి మరియు ముఖ్యులను వైశ్య ప్రముఖులను స్థాయి సంఘములో చేర్చుకొనుటకు కార్య నిర్వాహక సభకు అధికారము ఇవ్వబడినది. మరియు ఈ సభ్యులు స్థాయి సంఘ సభ్యులకుగల అధికారములన్నియు కలిగియుందురు.

ఆంధ్ర అసెంబ్లీలో డిప్యూటీ స్పీకరు శ్రీ కల్లూరి సుబ్బారావు గారు సేల్సుటాక్సు సవరణ బిల్లుపై ప్రసంగించుచు వైశ్యులను నిందించినందున ఈ సభవారు తీవ్రముగ ఆక్షేపణ తెలుపుచు అసెంబ్లీ ప్రొసీడింగ్సు నుండి అసభ్యతతోకూడిన నింద వాక్యములను తొలిగించుటకు తగు చర్యలు తీసుకొనవలెననితీర్మానించిరి.

హైద్రాబాదునుండి శ్రీ కె. సి. గుప్తగారి సంపాదకత్వమున వెలువడుచున్న "గుప్త" మాస పత్రికకు సభ్యులుగా చేరి, విశాలములనిచ్చి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలెనని వైశ్య మహాజనులందరికి విజ్ఞప్తిచేయుచు మహాసభ పక్షమున ప్రతి సంవత్సరము 251 రూ॥ చొప్పున విరాళము యిచ్చుట.

ఇథోపియారాజు పర్యటనకు ప్రత్యేకంగా రాష్ట్రపతి విమానం ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 24

ఈనెల 25వ తేదీన మూడురోజుల భారతదేశ పర్యటనపై బొంబాయికి చేరుకుంటున్న ఇథోపియా రాజు హెయిలీ సెలాసీకొరకు రాష్ట్రపతి వైకౌంట్ విమానం 'రాజహంస' ప్రత్యేకింపబడింది.

ప్రధాని నెహ్రూ ఈ విమానంలోనే తన బరోడా, సౌదీఅరేబియా పర్యటనలను దిగ్విజయంగా ముగించుకొని వచ్చారు.

సెక్యులర్ భారతదేశం

శ్రీగోవిందవల్లభపంత్ అభిభాషణ

ఇండోర్, అక్టోబర్ 24

'భారతదేశంలో సెక్యులర్ ప్రభుత్వం నిర్వహిస్తున్నది కనుక మతపాక్షిక క్యానికి మతసంస్థలకు ఏ మాత్రం చోటులేదు. ఈనాడు కనిపించే మత సంస్థలు, కమ్యూనిస్టు సంస్థలు మన స్వాతంత్ర్య పోరాటకాలంలో ఎక్కడా కానరాలేదు. కాని ఇప్పుడు మత సంస్థలపేరుతో రాజకీయాల్లో జొరబడి అధికారం హస్తగతంచేసుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. వీటిపట్ల ప్రజలు జాగ్రత్తవహించాలి' అని కేంద్రహోంమంత్రి శ్రీ జి. బి. పంత్ యిక్కడ మహాత్ముని విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ హెచ్చరించారు.

పాకిస్థాన్‌లో కూడా, పాకిస్థాన్ అస్తిత్వానికి కారణభూతమైన ముస్లింలీగునే ప్రజలు అధికారంనుండి తగలాగారని ఆయన ప్రస్తావించారు. ఇక కమ్యూనిస్టులు దేశంలో అల్లకల్లోలంతప్ప వారకోరేది మరేమీ ఉండదు. కాని మనకు గాంధీజీ చూపించిన నవపథంలోనే విశ్వాసం ఉంది అని పంత్ అన్నారు.

నమూనా గ్రామాలు

సమాజ వికాస, జాతీయ వికాస కార్యక్రమాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 24

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో వివిధ రాష్ట్రాలలోనినమూనా వికాస, జాతీయ వికాస కార్యక్రమాల ప్రాంతాలలో 625 గృహ నిర్మాణ పథకాలను అమలు జరపడానికి గ్రామాలను నిర్ణయించడానికి తోడ్పడవలసిందిగా సమాజ వికాస వ్యవహారాల మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

కాల్పనిక జనాభా ప్రకారం ఒక్కొక్క రాష్ట్రానికి జనాభా నిష్పత్తిమేరకు కేటాయించబడిన పథకాలు: ఆంధ్రకు 37, అస్సాం 17, బీహారు 79, బొంబాయి 58, మధ్యప్రదేశ్ 38, మద్రాసు 61, ఒరిస్సా 27, పంజాబు 22, ఉత్తరప్రదేశ్ 111, పశ్చిమ బెంగాలు 40, హైదరాబాద్ 33, మధ్యభారత్ 14, రాజస్థాన్ 28, మైసూరు 16, పెప్సూ 6, సౌరాష్ట్ర 7, తిరువాన్కూర్-కొచ్చిన్ 17, అజ్మీరు 1, భోపాల్ 1, కూర్గు 1, ఢిల్లీ 1, హిమాచల ప్రదేశ్ 2, కచ్ 1, మణిపూర్, త్రిపుర 1, వింధ్యప్రదేశ్ 6, జమ్ము అండ్ కాశ్మీర్ 5.

అణ్వస్త్ర ప్రయోగాలు

అమెరికా నిలుపజాలదని ఐసెన్ హోవర్

వాషింగ్టన్, అక్టో 24

యుద్ధానంతర చరిత్రను గమనిస్తే అమెరికా ఏదోఒక అంతర్జాతీయ కంట్రోలు, నిరాయుధీకరణలేనిదే హైడ్రోజన్‌బాంబు ప్రయోగాలను నిలుపజాలదని ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ అమెరికా ప్రభుత్వంప్రచురించిన సూక్లీర్ రేడియేషన్ సమస్యకు చెందిన రెండు డాక్యుమెంట్లకు మున్నుడి వ్రాస్తూ అభిప్రాయం వెల్లడించాడు.

అంతర్జాతీయ రక్షణలు కల్పించబడేవరకు అమెరికా నవీనాయుధాలు పరిశోధనాల్లో అభివృద్ధిని సాధించడాన్ని ఆపివేయడనికూడా ఐక్ ఆ మున్నుడిలో పేర్కొన్నాడు.

హైదరాబాద్ నగరంలో

చౌక ధాన్యపు దుకాణాల ఉద్యమాన్ని ప్రారంభించిన కుమారి పద్మజా నాయుడు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమించబడినందులకు అభినందనల తెలుపుటకయి 25వ తేదీ ఉదయం 9-30 గంటలకు నారాయణగూడా వై-ఎం-సి-ఎలో ఒక సమావేశం ఏర్పాటుచేయబడినది.

హంగెరి రాజధాని నగరంలో కల్లోల స్థితి

ప్రభుత్వ సైన్యాలకు శాంతిస్థాపనలో రష్యన్‌దళాల సహాయం

వ్యాన్, అక్టోబరు24

నేటి ఉదయం హంగరీలో సాయుధ విప్లవం తలెత్తినది. ఇమ్రినాగి ప్రధానిగా అధికారంలోనికి వచ్చినా కలతలు తగ్గలేదు. విప్లవకారుల్ని అణచివేయడానికి, హంగరీ సైన్యానికి సహాయం చేయడానికి సోవియట్ సైన్యం పిలువబడినట్లు బుడాపెస్టు రేడియో ప్రకటించినది. కర్ఫ్యూ విధించబడింది.

బుడాపెస్టులో నిన్నటిదినంకొట్లాటలు ప్రారంభమైనవి ప్రభుత్వం అన్నీఊరేగింపులను, సమావేశాలను నిషేధించినది.

విప్లవ వ్యతిరేక మరియుఅభివృద్ధి నిరోధక శక్తులు ప్రభుత్వ బిల్డింగులు మరియు పోలీసులపై దాడులుచేయడం ప్రారంభించాయని గతరాత్రి బుడాపెస్టు రేడియో ప్రకటించినది.

రేడియో బ్రాడ్‌కాస్టతర్వాత ప్రభుత్వం ఒక ప్రకటనను విడుదల చేసినది. దీనిపై మంత్రిమండలి సంతకంగూడా కలదు- శాంతిభద్రతల పరిపోషించడానికి ప్రజాప్రయోజనాల దృష్ట్యా అన్ని సమావేశాలు ఊరేగింపుల నిషేధించదమైనదనిఇందు వివరించబడినది- రక్షకభటవర్గానికి శాంతిభంగకారుల నిర్దాక్షిణ్యంగా శిక్షించవలసినదిగా ఉత్తర్వులు ఇవ్వబడినవి. ఉదయం తొమ్మిది గంటల తర్వాత అవసరమైతేతప్ప బయటికి ఎవరూ వెళ్ళరాదని ఉత్తర్వులు ఇవ్వబడినవి. ఇంకా విప్లవవ్యతిరేకులు శిక్షించబడవలసి ఉన్నదని తెలుపబడుచున్నది.

నాగ్యాపిస్టుందాన్ని అనుసరించి హంగేరియన్ వర్కర్స్‌పార్టీ జనవరి అపీల్‌పై సోవియట్ సైనికులు హంగేరియన్ దళాలకు శాంతిస్థాపనలో తోడ్పడుచున్నారు.

ప్రధాని విజ్ఞప్తి

హంగరీ నూతన ప్రధానిగా నియమింపబడిన నాగే నేడు రేడియోలో ప్రజలకు ఒక విజ్ఞప్తిచేస్తూ వెంటనే కల్లోలాన్ని నిలిపివేయవలసిందిగా కోరారు.

"నేను ప్రధాన మంత్రిని త్వరలో దేశమంతటా ప్రశాంతత్వం నెలకొనగలదని ఆశిస్తున్నాను.

శాంతియుత కృషిపై ఆధారపడియున్న మన కార్యక్రమం త్వరలో నెల్లడౌతుంది" అని ఆయనన్నారు.

హైదరాబాద్‌కు రాక

కవిరాజ్ పండిట్, దుర్గాదత్తశర్మ వైద్య భాదస్పతి' బ్రహ్మంద ప్రఖ్యాత నవరత్నకల్ప కనిపెట్టినవారు.

హైదరాబాద్‌నందు ప్రతినెల 23 వ తేదీ

కాడ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్డు, ఫోన్: 5591

సంప్రతించు వేళలు:

ఉ॥ 9 30 నుండి మ॥12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటలవరకు వారిని కలసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

'నవరత్న కల్ప' వాడండి. రవలు, రత్నములు, ముత్యములు పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణివైఢూర్యాన్ని విలువగల రాళ్ళు కలిసినవి.

అన్నివిధముల దీర్ఘవ్యాధుల నిర్మూలనకు:

నరముల పటుత్వము, ఉబ్బసము, అతిమూత్రవ్యాధి, మతిమరుపు, నెత్తురు చెడిపోవుట, అజీర్ణ వ్యాధి, మొలలు, బోదకాళ్ళు, మొదలగునవున్న వ్యాధులకు అమోఘమైన ఔషధము. ఈ మందును ఉపయోగించండి.

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే మందు-

అన్ని క్యాంపులఅడ్రసులకు మరియు ఉచిత లిటరేచరుకు వ్రాయండి.

Navaratna Kalpa Pharmacy
JalandharCity India
Grams: Navaratna,

మొరాకోలో ఫ్రెంచి సైన్యాలు

మొరాకో విదేశాంగ మంత్రాంగ ఆరోపణ

రాబాట్, అక్టోబర్ 24

మొరాకోలో ఫ్రెంచి సైన్యాలు పెద్దఎత్తున ఉంచబడటంపై ఫ్రెంచి రాయబార కార్యాలయానికి మొరాకో విదేశాంగ మంత్రాంగం తమ తీవ్ర ఆక్షేపణను తెలిపినది-

మొరాకోలో సైన్యాన్ని పెంచడం రాయల్ మొరాకో సైన్యపు కమాండర్ ఇన్ చీఫ్ ప్రిన్స్ మౌలే హసేన్ మరియు మొరాకోలో ఫ్రెంచి సైన్యపు కమాండర్ జనరల్ జాల్ ఎలెల మధ్య చేసుకొనబడిన ఒప్పందానికి వ్యతిరేకమని ఈ మంత్రాంగం పేర్కొనినది.

థైరాయిడ్ గ్లాండ్‌కు శస్త్ర చికిత్స

కొత్తగూడెం, అక్టో 24

14 సంవత్సరాల పిల్లవానికి థైరాయిడ్ గ్లాండ్ భాగానికి ప్రమాదస్థితి ఏర్పడగా ఇక్కడ విజయవంతంగా ఆపరేషన్ చేయబడినది. కొద్ది నిముషాలపాటు శ్వాస ఆగిపోయి ఉండెను.

ఇప్పుడు ఈబాలుని మెడ సాధారణస్థితికి పరిమాణానికి వచ్చినది.

1956 దీపావళి సెలవులలో

కన్సెషనల్ రిటర్న్ టికెట్లు

1956 అక్టోబరు 30 వ తేదీ నుండి నవంబరు 4 వ తేదీ వరకు (రెండురోజులు కలిపి) అన్ని రైల్వేలపైన 150 మైళ్ళకు లేక అంతకు ఎక్కువ దూరములగల ఏ రెండు స్టేషనులమధ్య స్థానిక మరియు (గ్రూపు బుకింగ్ ద్వారా ఒకటి, రెండు, మూడు తరగతులకు 1 3/4 (ఒకటిన్నుపాతిక) ఒకే ప్రయాణపు రేటుతో కన్సెషనల్ రిటర్న్ టికెట్లు ఇవ్వబడును. 150 మైళ్ళదూరము ప్రకారము 150 మైళ్ళకంటే తక్కువభాగపు ఏ రెండు స్టేషనులమధ్యకూడా కన్సెషనల్ రిటర్న్ టికెట్లు ఇవ్వబడును. అయితే 150 మైళ్ళకుగల కన్సెషనల్ రిటర్న్ రేటు రెండు సింగిల్ ప్రయాణపు రేటుకంటే తక్కువ యుండవలెను.

అడ్వాన్సు బుకింగ్ సందర్భములో ప్రయాణము ఆరంభించిన తేదీనుండిగాని లేక, రిటర్న్ టికెట్లు జారీచేయబడిన తేదీనుండిగాని తిరుగు ప్రయాణము 15 రోజులలోగా ముగించవలెను.

తిరుగు ప్రయాణములో ప్రయాణము ఆపుటకు వీలులేదు.

తిరుగు ప్రయాణము మొదలుపెట్టకమునుపు ప్రయాణీకులు తమయొక్క సరియైన తేదీ నమోదు చేసుకొనుటకుగాను తమ రిటర్న్ సగము టికెట్టును బుకింగ్ ఆఫీసులో చూపించవలెను. ప్రయాణీకులు తమ రిటర్న్ టికెట్లపై తిరుగు ప్రయాణము తేదీ నమోదు చేయించకపోయినను లేదా తిరుగుప్రయాణములో ప్రయాణము ఆపుదలచేసినను అట్టివారు టికెట్టు లేకుండా ప్రయాణము చేయువారుగా భావించబడుదురు.

అమలులో నున్న నిబంధనలు, సరకుల ప్రకారము టికెట్లు ఇవ్వబడును. పూర్తి వివరములు సంబంధించిన స్టేషనుమాస్టర్ల నుండి పొందవచ్చును.

సెంట్రల్ మరియు వెస్టరన్ రైల్వేస్

MASTHANA DURBAR BATHI
AWARDED GOLD MEDALS FAMOUS ALL OVER INDIA.

మీ యిల్లు అంతా కాకాపూల సువాసన కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మీ మనస్సు ఆనందం కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మైసూర్ ఐ. అగర్ బత్తి వర్క్సు సికింద్రాబాద్.

పరిశుభ్రముగా ఆరోగ్యవంతమైన దంతములు

"ఫరూకి దంత చూర్ణము"

★ మీ దంతములను పరిశుభ్రముగాను తెల్లగాను ఉంచును.
★ క్షీణదశనుండి రక్షించును.
★ చెడుగాలిని పారద్రోలును.
★ దంతపు కుదుళ్ళను కాపాడును.

అనేక ఓషధులనుండి రసాయనపద్ధతులపై తయారుచేయబడినది

ప్రతిచోట అమ్మబడును. 0-8-0, 0-5-0.

జిందా తిలిస్మాత్ వారి తయారి

(Universal)

Edited, Printed&PublishedbyN.NarothamReddy
M.A,atthe GolkondaPublicationsLtd. Hyderabad